నినాదం
తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం
గురువారం
26 ఫిబ్రవరి 2026

# రూఫ్ టాప్ సోలార్ సిస్టం

# మార్చిలోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 25 (నినాదం):**

నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, కనగల్ గ్రామంలో టి ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" పనులను పరిశీలించారు. కనగల్ మండలంలో, కనగల్ గ్రామంలో 292 మంది గృహ జ్యోతి లబ్ధిదారులు ఉండగా, వీరికి రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు పైలెట్ పద్ధతిన ఎంపిక చేయడం జరిగింది. అంతేకాక జిల్లాలోని అనుముల మండలం అనుముల, దేవరకొండ మండలం ముదిగొండ గ్రామాలలో సైతం పైలెట్ పద్ధతిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాలలో ఈ పథకం అమలు చేయనుండగా, నల్గొండ జిల్లాలో మూడు గ్రామాలు ఇందుకు ఎంపిక కాబడ్డాయి. ఈ మూడు గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లపై రెండు కిలోవాట్ల " రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేస్తారు. ముందుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్



సిస్టం" ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతను అధికారులు సర్వే నిర్వహించి అనంతరం "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రెండు ,మూడు రోజుల్లో పైన పేర్కొన్న మూడు గ్రామాలలో సర్వే పూర్తయిన వెంటనే" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటుండగా, కనగల్ గ్రామంలో ఇది వరకే 77 ఇళ్లపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసే పనులు మొదలయ్యాయి.

"రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు వల్ల గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ ద్వారా విద్యుత్తు అందుతుంది. దీంతో వారు 200 లోపు యూనిట్ల విద్యుత్తును వినియోగించుకుని తక్కిన విద్యుత్తును గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరుగుతుంది. రెండు కిలోవాట్ల "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు ద్వారా సుమారు 240 యూనిట్ల వరకు విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది దీని ద్వారా ఇటు లబ్ధిదారులకు, అటు ప్రభుత్వానికి ,రెండు వైపులా మేలు కలిగే ఈ పథకం పైలెట్ పద్ధతిన విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కనగల్ గ్రామంలో ఇప్పటివరకు 77 ఇళ్లపై పై" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, తక్కిన ఇళ్లపై కూడా సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు అవకాశాలను పరిశీలించి నిర్దేశించిన సమయంలో సోలార్ సిస్టం యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పక్కనే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. లబ్ధిదారు నల్లబోతు వెంకటమ్మతో మాట్లాడుతూ ఇంతవరకు ఎంత ఖర్చు అయిందని ? ఇంటి నిర్మాణం ఎప్పుడు మొదలుపెట్టారని? బిల్లులు వస్తున్నాయా? అని అడిగారు. మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులన్ని త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే బిల్లులు సైతం చెల్లిస్తున్నామని, ఎలాంటి అకౌంట్ సమస్యలు లేవని, శాంక్షన్ ఆర్డర్ తీసుకున్న తర్వాతే ఫోటో క్యాప్చర్ చేసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్,ట్రాన్స్కో ఏఈ ఆర్ ఎన్. జె. కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, సెక్రటరీ వీరబాబు, తదితరులు ఉన్నారు.

# అశ్వాపురంలో ఆదివాసి మహిళా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**అశ్వాపురం, ఫిబ్రవరి 25(నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని ఆదివాసి భవన్‌లో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను ఆధ్వర్యంలో ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సు ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. సదస్సును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి తంగేళ్ల భద్రయ్య మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను అధిగమించేందుకు వారు సంఘటితమై చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సమానత్వాన్ని రాజ్యాంగం హామీ ఇచ్చినప్పటికీ, ఆచరణలో ఇంకా వివక్ష కొనసాగుతోందని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు తెల్లం శ్రీను మాట్లాడుతూ



ఆదివాసి మహిళలు ఐక్యంగా కృషి చేసి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడిక వెంకటేశ్వర్లు, మాడే కోటేశ్వరరావు, బట్ట సత్యనారాయణ, కల్లూరి నరసింహారావు, కలచంద్రశేఖర్, చింత వెంకటేశ్వర్లు, చాప ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్లు



**చేవెళ్లబఫిబ్రవరి 25(నినాదం ):**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ, 10వ వార్డు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, 12వ వార్డు కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రత్నం, భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, మేనేజరు నరేందర్ తో పాటు చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజ ఆగి రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి అనంతనారి ఫౌండేషన్ చేయూత

**చేవెళ్ల,ఫిబ్రవరి 25 ( నినాదం ):**

చేవెళ్లకు చెందిన మంగలి శ్రీనివాస్ అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న అనంతనారి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు మంగలి వెంకటేష్ వాణి సక్కుబాయి మానవత్వాన్ని చాటుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధితుడికి నేరుగా సహాయక నిధులు అందజేసి కుటుంబానికి ధైర్యం నింపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలనే ఆకాంక్షతో దాతృత్వం గల వ్యక్తులు ముందుకు వచ్చి తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు. అవసర సమయంలో మనసున్న వారు చేయూతనిస్తే బాధిత కుటుంబాలకు పెద్ద ఊరట కలుగుతుందని తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం



**అశ్వాపురం, ఫిబ్రవరి 25 (నినాదం):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రం వద్ద అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు.మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు వంటి నిషేధిత వస్తువులు తీసుకురావద్దని అధికారులు ముందుగానే హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# మొరం అక్రమ రవాణాపై పోలీసుల దాడి ట్రాక్టర్ స్వాధీనం

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. గొల్లపల్లి నుంచి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా మొరం తరలిస్తున్న డ్రైవర్ గట్టయ్యతో పాటు ట్రాక్టర్‌ను ముల్కనూర్ ఎస్సై ఎం. రాజు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం. రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం, ఇసుక వంటి ఖనిజ వనరులు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణాపై నిఘా మరింత పెంచి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైవర్‌పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రజలు కూడా అక్రమ రవాణా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నిరుద్యోగ యువత ఆర్మీ కోచింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి

## సైనిక్ అకాడమీ డైరెక్టర్ ఎండి.గౌస్ పాషా

**కల్వకుర్తి, ఫిబ్రవరి 25 (నినాదం):**



కల్వకుర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్మీ కోచింగ్ సెంటర్ ను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సైనిక్ అకాడమీ డైరెక్టర్ ఎండి గౌస్ పాషా బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీలో అగ్ని వీర్ ఉద్యోగాల్లో నిరుద్యోగ యువత చేరడానికి కల్వకుర్తి పట్టణంలో మొట్ట మొదటిసారిగా సైనిక అకాడమీ ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 6305377821 నంబర్ పై సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

## మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం )**

నగర ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసిన కమిషనర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, మత సామరస్యానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం పోలీసులకు అవసరమని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ భీంరావు, ట్రాఫిక్ సహాయ పోలీస్ కమిషనర్ యాదగిరిస్వామి, గ్రామీణ సహాయ పోలీస్ కమిషనర్ విజయకుమార్, ట్రాఫిక్ విభాగ సిబ్బంది, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# రామన్నగూడ వాసి పెద్దొల్ల శ్రావణ్ కుమార్‌కు డాక్టరేట్

**చేవెళ్ళ ఫిబ్రవరి 25(నినాదం):-**

చేవెళ్ల మున్సిపాలిటీలోని రామన్నగూడకు చెందిన పెద్దొల్ల శ్రావణ్ కుమార్ ప్రతిష్టాత్మక బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం పీహెచ్డి అవార్డుకి ఎంపికయ్యారు. శ్రావణ్ కుమార్, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధ్యక్షులైన ప్రొఫెసర్ సి. శ్రీ రామచంద్ర మూర్తి గారి పర్యవేక్షణలో 'భవానీ దేవి కథలు- మానవీయత' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈరోజు ఈ పరిశోధనకు సంబంధించిన చీఫ్ ఎగ్జామినర్ గా కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీదేవి గారు హాజరై వైవా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ కు డాక్టరేట్ ప్రదానం చేసేందుకు అంగీకరించారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కమలాపూర్ ఫిబ్రవరి 25 (నినాదం)**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మండలంలో మొదటి రోజు బుధవారం సి సి కెమెరాల నిఘాలో ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒకటి ప్రభుత్వ జూనియర్ కళాశాల,రెండవది ఆదర్శ పాఠశాల. రెండు పరీక్షా కేంద్రాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు 590 విద్యార్థులను కేటాయించగా 579 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా,11 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రంలో 296 మంది విద్యార్థులు కేటాయించగా 290 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. అందులో తెలుగు పేపర్ 249 మంది విద్యార్థులకు గాను 244 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 5 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. సంస్కృతం పేపర్ 12 మంది విద్యార్థులకు గాను మొత్తం విద్యార్థులు హాజరయ్యారు. హిందీ పేపర్ 35 మంది విద్యార్థులకు గాను 34 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఒకరు గైర్హాజరు అయ్యారని, ఆదర్శ పాఠశాలప్రిన్సిపాల్ పరీక్ష కేంద్రం చీఫ్ సుపరిండెంట్ డా జి అనిత తెలిపారు. అదేవిదంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 294 మంది తెలుగు పేపర్ విద్యార్థులకు గాను 289 మంది విద్యార్థులు హాజరు కాగా 5 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరీక్షా కేంద్రం చీఫ్ సుపరింటెండెంట్ మాధవి తెలిపారు.రెండు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నీటిని పొదుపుగా వాడుకోవాలి

## 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్

**చేవెళ్ల, ఫిబ్రవరి 25 (నినాదం)**



నీటిని పొదుపుగా వాడుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని రజక నగర్, అంబేద్కర్ నగర్(పోచమ్మ గుడి )లలో పాడైనపోయిన బోర్ మోటర్లను బాగు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, చిన్న చిన్న అవసరాలకు బోరు వేయడం వల్ల మోటార్ కాలీపోతుందని, ప్రజాధనం దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా వార్డులో ఏ సమస్య తలెత్తిన తమ వద్దకు తీసుకురావాలని కోరారు. వార్డులో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని స్పష్టం చేశారు.



# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇవ్వాలి

## పాగర్తి సుధాకర్..!

**పాలేరు ఫిబ్రవరి 25( నినాదం)**

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మరియు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని నేలకొండపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ఆఫీసులో వినతిపత్రం ఇవ్వడం జరిగింగింది. ముఖ్య అతిథిగా బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలను గుర్తించి రాజకీయాలకు అతీతంగా ఇండ్ల స్థలాలు మరియు డబుల్ బెడ్రూం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు, పేదల పక్షాన రాజీలేని పోరాటాలకు భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ సిద్ధంగా ఉందనీ అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబొయిన గోవిందరావు, బాజా రామకృష్ణ,సీనియర్ నాయకులు భువనాసి దుర్గారావు,నాయకులు షేక్ షర్ఫుద్దిన్,సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్ష వర్ధన్,కందరబోయిన గోపి, గుండెపొంగు క్రాంతి,జెల్లా సురేష్,పుట్టా సత్యనారాయణ,బ్రహ్మవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మిట్టపల్లి సురేందర్



**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్యతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, యువ నాయకులు పాల్గొని చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమం ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో సాగింది. చైర్మన్ ని కలిసిన మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసం మీద గెలిచి బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా నిలవాలని ఆకాంక్షించారు. సాహిత్యం, సాంస్కృతిక రంగాలకు ప్రోత్సాహం అందించడంతో పాటు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.



# పసికందు మృతిపై మాల జన సమితి ఆందోళన

**అశ్వాపురం, ఫిబ్రవరి 25 (నినాదం):**

నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన కుమ్మెర జాతరలో దైవ దర్శనానికి వెళ్లిన వారిపై జరిగిన దాడిని ఖండిస్తూ అశ్వాపురం మండల కేంద్రంలో మాల జన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు చెట్టి సురేష్ మాట్లాడుతూ, కులం పేరుతో దూషిస్తూ దాడి చేసి రెండు నెలల పసికందు ప్రాణాలు తీసిన దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళిత కుటుంబానికి చెందిన కోడలిని వివాహం చేసుకున్నందుకు సామాజిక బహిష్కరణకు పాల్పడటమే కాకుండా, గుడిలోకి ప్రవేశించాలంటే డబ్బులు చెల్లించాలని అగ్రకులాల పెద్దలు ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. ఎందుకు డబ్బు చెల్లించాలని ప్రశ్నించినందుకు బాధితులపై ముకుమ్మడి దాడి చేశారని ఆరోపించారు. దాడి సమయంలో కనికరం లేకుండా రెండు నెలల చిన్నారిని కాలితో తొక్కడంతో, ఆ శిశువు మూడు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిని ఎవరినీ వదలకుండా వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలని, అగ్రకులాల పెత్తందారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రావుల వెంకటేశ్వర్లు, జూపల్లి ధ్రువకుమార్, చెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 26
ఫిబ్రవరి 2026

## మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మిట్టపల్లి సురేందర్



**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం):**
జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, యువ నాయకులు పాల్గొని చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమం ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో సాగింది. చైర్మన్ ని కలిసిన మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసం మీద గెలిచి బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా నిలవాలని ఆకాంక్షించారు. సాహిత్యం, సాంస్కృతిక రంగాలకు ప్రోత్సాహం అందించడంతో పాటు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కమలాపూర్ ఫిబ్రవరి 25 (నినాదం) :**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మండలంలో మొదటి రోజు బుధవారం సి సి కెమెరాల నిఘాలో ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒకటి ప్రభుత్వ జూనియర్ కళాశాల,రెండవది ఆదర్శ పాఠశాల. రెండు పరీక్షా కేంద్రాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు 590 విద్యార్థులను కేటాయించగా 579 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా,11మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రంలో 296మంది విద్యార్థులు కేటాయించగా 290 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.అందులో తెలుగు పేపర్ 249 మంది విద్యార్థులకు గాను 244 మంది విద్యార్థులుపరీక్షకు హాజరుకాగా 5 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. సంస్కృతంపేపర్ 12 మంది విద్యార్థులకు గాను మొత్తం విద్యార్థులు హాజరయ్యారు. హిందీపేపర్ 35 మంది విద్యార్థులకు గాను 4 మంది విద్యార్థులు పరీక్షకుహాజరుకాగా ఒకరు గైర్హాజరు అయ్యారని, ఆదర్శ పాఠశాలప్రిన్సిపాల్ పరీక్షకేంద్రం చీఫ్ సుపరిండెంట్ డా జి అనిత తెలిపారు. అదేవిదంగా ప్రభుత్వజూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 294 మంది తెలుగు పేపర్ విద్యార్థులకుగాను 289 మంది విద్యార్థులు హాజరు కాగా 5 మంది విద్యార్థులు గైర్హాజరుఅయినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరీక్షా కేంద్రం చీఫ్‌సుపరిండెంట్ మాధవి తెలిపారు.రెండు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లాఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులుబందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ డా.జి




**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) ఫిబ్రవరి25.( నినాదం):**
నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 6 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:**
వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

### దుద్దిళ్ల" అడుగుజాడల్లో

## ప్రజా సేవకై జీవితం అంకితం

**-అభివృద్ధి, కార్యకర్తల సంరక్షణకు నిరంతరం కృషి**

**-మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 25, (నినాదం):**
ఎవరు ఎన్ని కుట్రలు చేసినా..పదవి, అధికారం ఉన్నా లేకున్నా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అడుగుజాడల్లో మార్గనిర్దేశంలో ప్రజా సేవకు జీవితం అంకితమని వెంకట్రావుపల్లి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధి నుండి రామగుండం కార్పొరేషన్ పరిధిలో విలీనమైన 15వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిఫారం పై కార్పొరేటర్ గా పోటీ చేసిన క్రమంలో కొంత మంది సొంత పార్టీ వెన్నుపోటుదారులు, కాంగ్రెస్ ద్రోహులు అక్కసుతో బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతునిచ్చి నన్ను ఓడించారాని గుర్తు చేశారు. పార్టీలో విధేయులమని చెలామణి అవుతూ అనేక విధాలుగా లబ్ది పొందిన సదరు వెన్నుపోటుదారులు.. మేము నికార్సైన కాంగ్రెస్ వాదులమని సిగ్గు లేకుండా ప్రచారాలు చేసుకోవడం వారి అవకాశావాద బుద్ధికి నిదర్శనమన్నారు. వెన్నుపోటుదారుల కుట్రతో ఓటమిపాలైన విషయాన్ని పూర్తి ఆధారాలతో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లకు వివరించగా... సదరు కాంగ్రెస్ పార్టీ ద్రోహుల పై క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించి సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సస్పెన్షన్ తరువాత నుండి తమ భవిష్యత్తు ఏంటి అని మతిభ్రమించి తెరచాటు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరు మేము కాంగ్రెస్ పార్టీ నాయకులమని చెప్పుకుంటూ.. బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా నిలిచారని విజ్ఞులైన డివిజన్ ప్రజలకు తెలుసన్న విషయాన్ని గ్రహించాలన్నారు. తన వెంట ఉన్న కార్యకర్తలను, మద్దతుగా నిలిచిన ప్రజల పై బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు, కార్యకర్తలకు వెన్నంటి ఉంటూ, డివిజన్ అభివృద్ధి కొరకు జీవితాంతం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## ఆహార భద్రత పై అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం

**-కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25.( నినాదం):**
నిర్మల్ జిల్లాలోని ప్రజల్లో ఆహారభద్రతపై అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలు, మండలాల వారిగా ప్రజలకు, వ్యాపారులకు ఆహార భద్రతకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యాపారులందరూ కచ్చితంగా ఆహార భద్రత నియమాలు పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన కలిగేలా విద్యా, వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. వర్క్ షాప్ లు నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఫుడ్ సేఫ్టీ నియమ, నిబంధనలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఆహార భద్రత నియమాలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారి బి.ప్రత్యూష అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ టి. నాయక్, డిఇఓ భోజన్న, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై బురదజల్లితే తిరగనివ్వం

**ఘాటుగా స్పందించిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు**



**దమ్మపేట, ఫిబ్రవరి 25(నినాదం):**
నిస్వార్థ నాయకుడు, అభివృద్ధి ప్రధాత నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై సోషల్ మీడియా ముసుగులో కొందరు కిరాయి జర్నలిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాలను మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల అంశాన్ని అడ్డం పెట్టుకుని వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న తొలివెలుగు రఘు, కాళోజీ టీవీ దాసరి శ్రీనివాస్ లపై ఆయన నిప్పులు చెరిగారు. వీరిద్దరి బ్రతుకులు బ్లాక్మెయిల్ బ్రతుకులు అని పైడి ధ్వజమెత్తారు. కొంతమంది రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తూ, ఎంగిలి మెతుకులకు ఆశపడి పారితోషికాలు తీసుకుని వార్తలు రాస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా వెలుగుమట్ల ప్రాంతంలో పేదలను రెచ్చగొట్టేందుకు వీరు పది లక్షల రూపాయల డీల్ కుదుర్చుకున్నారని, వీరికి పేదలపై ఉన్నది ప్రేమ కాదు, కేవలం పైసల మీద ఉన్న యావ అని మండిపడ్డారు. వెలుగుమట్ల భూములకు మంత్రి తుమ్మల ఎలాంటి సంబంధం లేదని, కోర్టు తీర్పు మరియు భూదాన్ బోర్డు ఫిర్యాదు మేరకే అక్కడ అధికారులు చర్యలు చేపట్టారని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే ఏ చిన్న అవినీతి మచ్చ లేని మంత్రి తుమ్మల పై బురద అంటించాలని చూడటం సూర్యునిపై ఉమ్మెయ్యడమేనని ఎద్దేవా చేశారు. గతంలో రఘును ఒక సంస్థ నుండి ఎందుకు వెళ్లగొట్టారో, దాసరి శ్రీనివాస్ తన భార్యను వేధించి పోలీసులతో ఎందుకు దెబ్బలు తిన్నారో ఖమ్మం ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. అటువంటి క్రిమినల్ చరిత్ర ఉన్న వ్యక్తులు మీడియా ముసుగులో వేషాలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## మానవత్వం చాటిన ఉపాధ్యాయులు

**- తోటి ఉపాధ్యాయుడి వైద్యానికి లక్ష విరాళం**



**మహాముత్తారం, ఫిబ్రవరి 25(నినాదం):**
విద్యాబుద్ధులు నేర్పడమే కాదు అవసరమైతే తమవంతు సాయం చేస్తామంటూ ఉపాధ్యాయులు తమ సేవాగుణాన్ని చాటుకున్నారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో ఉన్న ఉపాధ్యాయుడికి ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు మండల ఉపాధ్యాయ బృందం... వివరాల్లోకి వెళ్తే...మహా ముత్తారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న మంగళారం శ్రీనివాస్ కి గుండెనొప్పి( హార్ట్ ఎటాక్ ) రావడంతో కరీంనగర్లోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ తమ వంతుగా ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద పదహారు రూపాయలు విరాళంగా జమ చేసి మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు, మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ తమ మానవత్వాన్ని చాటుకున్నారని, మంచి చేయడంలోనే ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని, చేసిన సహాయం చిన్నదే కావచ్చు కానీ మనమందరం ఉన్నామనే ధైర్యం ఎదుటి వారికి కొండంత అందనిస్తుందన్నారు ఉపాధ్యాయ వృత్తియే సమాజంలో ఒక నూతన మార్పును తీసుకువచ్చే విధంగా ఉపాధ్యాయులు అందరూ కూడా కృషి చేయాలన్నారు. డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో ఉపాధ్యాయ బృందం ఎప్పుడూ ముందుంటుందని, వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతగా ముందుకు పోతుందని, అందరూ కలిసి సహాయ సహకారాలు అందించడంలోనే ఉపాధ్యాయులు సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చినారని, ఈ విషయం జిల్లాకే ఆదర్శమని, మంచి చేసిన ఎవరికైనా ప్రోత్సహించే విధంగా మన కార్యక్రమాలు ఉంటాయని, రాబోయే తరమే ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్ళవలసిన అవసరం ఉందన్నారు. మీనాజీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సతీష్ ప్రకాష్ మాట్లాడుతూ, నేటి సమాజంలో ఉపాధ్యాయులు మాత్రమే భవిష్యత్తు పునాదులు ఏర్పాటు చేయడంలో ముందుంటారని, దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదుల మధ్యనే కాకుండా బయట సమాజాన్ని కూడా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు, మహాముత్తారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ ఈమధ్య మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని, ఒక కుటుంబంలోనే కుటుంబ సభ్యులను పట్టించుకునే పరిస్థితిలో లేకుండా సెల్ఫోనే జీవితం అనుకున్న టువంటి ఈ సమాజానికి తీర్చిదిద్దాల్సిన అవసరం ప్రతి ఉపాధ్యాయుని పై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో ములుగుపెల్లి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు సాంబశివరావు, డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ కార్యదర్శి చెర్రీ ప్రభాకర్, తెలంగాణ పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చి రాములు, పి ఆర్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి భూక్య,రవి నాయక్, అజ్మీర రవీందర్,డి టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జాటోత్ రాంసింగ్,విజయకుమార్ తపస్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ , ఎస్ టి యు మండల అధ్యక్షులు వెంగళ శ్యామ్, వివిధ సంఘ బాధ్యులతోపాటు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు , దేవుసింగ్, సంతోష్ బాబు గీతా రాణి, పాషా, వెంకటేష్, శ్రీనివాస్, రాజశేఖర్ రావు, రత్నకుమారి హనుమంతు, భాస్కర్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ రోజా, సి ఆర్ పి బాలాజీ, ఐఆర్పి శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు



**కల్వకుర్తి, ఫిబ్రవరి 25 (నినాదం) :**
ఊర్కొండ మండలం మాదారం గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాచాలపల్లి గ్రామానికి చెందిన బూర్గుల వెంకటయ్య (42) బుధవారం ఉదయం మాదారం చెరువులో చేపల వేటకు వెళ్లి చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయారని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకొని ఈతగాళ్ల సహాయంతో చెరు వులో గాలింపు చర్యలు చేపట్టిన వెంకటయ్య ఆచూకీ లభించక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో కన్నీరుపెట్టుకున్నారు. వెంకటయ్య ఆచూకీ లభించే వరకు ఈతగాళ్ల సహాయంతో ప్రయత్నాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## తప్పుడు ఆరోపణలు... తప్పుడు ప్రచురణలపై ఫిర్యాదు




**మహాదేవపూర్ ఫిబ్రవరి 25, (నినాదం) :**
తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తి తప్పుడు ప్రచురణాలు చేసిన ఓ పత్రికపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని చెన్నూరి వెంకటయ్య అనే వ్యక్తి నాగర్ కర్నూల్ లో జరిగిన ఓ సంఘటనపై మండలంలోని ఓ కులంపై ఆరోపణలు చేసినట్లు మహాదేవపూర్ రెడ్డి గాండ్ల కులస్తులు మహాదేవపూర్ ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా నాగర్ కర్నూల్ లో జరిగిన ఓ సంఘటనను మహాదేవపూర్ మండల కేంద్రంలో జరిగినట్లు ప్రచురించిన ఓ పత్రిక పై సైతం వారు ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. మా కులానికి సంబంధించి మనోభావాలను దెబ్బతీసేలా ఆరోపణలు చేసిన వ్యక్తితో పాటు తప్పుడు ప్రచురణలు రాసిన పత్రిక పట్ల చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఫిర్యాదులో రెడ్డి గాండ్ల కుల సంఘ మండల అధ్యక్షుడు ఐత రమేష్ రెడ్డి,నాయకులు చల్ల సమ్మిరెడ్డి, వేమునూరు వెంకటరెడ్డి, అయిత తిరుపతిరెడ్డి, చల్ల కేశవరెడ్డి, తోపాటు పలు రెడ్డిగాండ్ల కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై అసత్య ప్రచారాలు చేస్తే ఖబడ్దార్

**దమ్మపేట, ఫిబ్రవరి 25(నినాదం):**
మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్న జర్నలిస్టుల తీరుపై జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసాని నాగప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యంగా తొలివెలుగు రఘు మరియు దాసరి శ్రీనివాస్ వంటి వారు ఒక పద్ధతి ప్రకారం మంత్రి ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్ట్ రఘు మరియు దాసరి శ్రీనివాస్ చేసేవి వార్తలు కావని, అవి బ్లాక్మెయిల్ రాజకీయాలని విమర్శించారు. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ కులమతాలకు తావివ్వకుండా, కేవలం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తుమ్మల నాగేశ్వరరావుపై బురద చల్లడం సూర్యునిపై ఉమ్మెయ్యడమేనని అన్నారు. మీడియాను భ్రష్టు పట్టించే విధంగా వీరు చేస్తున్న రాజకీయ మండిపడ్డారు. గుమట్ల భూదాన్ భూముల వివాదంతో మంత్రికి ఎటువంటి సంబంధం లేదని నాగప్రసాద్ స్పష్టం చేశారు. ఆ భూములు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నాయని, కోర్టు తీర్పు భూదాన్ బోర్డు ఫిర్యాదు మేరకు అధికారులు చట్టబద్ధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. గతంలో పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలోనే వందలాది ఇళ్లను కూల్చివేశారని, మంత్రి తుమ్మలది అటువంటి చరిత్ర కాదని గుర్తు చేశారు. తుమ్మల పై కక్ష కట్టిన జర్నలిస్టులు కొంతమంది నాయకుల దగ్గర లక్షల రూపాయల పారితోషికం తీసుకుని, పేదలను రెచ్చగొట్టే కార్యక్రమానికి తెగబడ్డారని నాగప్రసాద్ సంచలన ఆరోపణలు చేశారు. వార్తల పేరుతో అర్థసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఖమ్మం ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రఘు మరియు శ్రీనివాస్ గతంలో వారు చేసిన తప్పులు, ఎదుర్కొన్న కేసుల గురించి ప్రజలకు తెలుసని, అటువంటి వ్యక్తులు నీతులు చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఇకనైనా తన తీరు మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని రఘును హెచ్చరించారు.

## సంస్థ ఆస్తుల పరిరక్షణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ అండ్ పీసీ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత**

**-సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 25, (నినాదం):**
సింగరేణిలో పని చేస్తున్న భద్రత సిబ్బంది పాత్ర కీలకమని, సంస్థ ఆస్తుల, ఉద్యోగుల ప్రాణాల పరిరక్షణకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు అన్నారు. బుధవారం రామగుండం రీజియన్-2 ఏరియా జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ లో సెక్యూరిటీ డిపార్ట్మెంట్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిపార్ట్మెంట్ రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఎఫ్ ఐ ఆర్ లు నమోదైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ ఐ ఆర్, సీనాఫ్ అఫెన్స్ (సిడిఎఫ్), రిమాండ్ సిడి, కన్వెషన్ రిపోర్ట్, చార్జిషీట్స్, నేరప్రవృత్తి, లోక్ అదాలత్, మెగా అదాలత్, కోర్టు డ్యూటీస్, బెయిలబుల్, నాన్ బెయిలబుల్, వ్యక్తుల మనస్థత్వాలు, తోటి ఉద్యోగులతో, కుటుంబ సభ్యులతో వ్యవహరించాల్సిన తీరుతెన్నుల గూర్చి క్లుప్తంగా వివరించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ సంస్థ ఆస్థుల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలని, దొంగతనాలు జరుగకుండా అరికట్టాలని సూచించారు. భద్రత ప్రమాణాలు కఠినంగా పాటించాలన్నారు. ఎస్ అండ్ పీసీ సిబ్బంది సంక్షేమానికి ఎల్లపుడు ప్రాధాన్యమిస్తుందని భరోసా కల్పించారు.ఈ సమావేశంలో ఆర్జీ-2, 3 ఏరియాల సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్స్ షరీఫ్ మహ్మద్, మహ్మద్ షబ్బీరుద్దీన్, సీనియర్ ఇన్ స్పెక్టర్ పి.స్వామి, జూనియర్ ఇన్స్పెక్టర్ పిపి.రాజయ్య, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ డి.శ్రీనివాస్ రావు, కె.సురేష్, ఇంటలిజెన్స్ గార్డ్ యం.డి మహబూబ్ అలి, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్ వైజర్లు సాయితేజ, లింగారెడ్డి పాల్గొన్నారు.

## నీల్వాయి పోలీసులు గుడుంబా స్థావారాల పై దాడులు



**చెన్నూరు ఫిబ్రవరి 25(నినాదం) :**
వేమనపల్లి మండలంలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధి లో గల బుయ్యారం గ్రామంలో అక్రమ గుడుంబా తయారీపై నీల్వాయి ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి మరియు చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పోలీస్ సిబ్బంది కలిసి సుమారు 40 మంది బుయ్యారం గ్రామంలో ప్రత్యేక సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు ఈ స్పెషల్ ఆపరేషన్లు 20 గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి దాడులు నిర్వహించి, సుమారు 5,000 లీటర్ల పులియబెట్టిన బెల్లం మిశ్రమం (గుడుంబా పానకం)ను ధ్వంసం చేశారు అనంతరం చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అక్రమంగా గుడుంబా తయారీ మరియు విక్రయాలు చట్ట విరుద్ధమని తెలిపారు. అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనవద్దని సూచించారు. గుడుంబా తయారీలో ఎవరైనా పాల్గొంటే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకర్తలు పాల్గొంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు కోరారు ఈ సర్చ్ లో చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ,ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, చెన్నూరు ఎక్సైజ్ సిఐ హరి, మంచిర్యాల డీటీఫ్ సీఐ సమ్మయ్య, చెన్నూరు ఎక్సైజ్ ఎస్సై రమణ, బెల్లంపల్లి ఎక్సైజ్ ఎస్సై శారద, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌కు బెయిల్ రావాలి

**-పోచమ్మ గుడిలో 500 కొబ్బరికాయలు కొట్టిన బి ఆర్ఎస్ నాయకులు**



**చెన్నూరు ఫిబ్రవరి 25(నినాదం) :**
చెన్నూరు పట్టణంలోని మదన పోచమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు మరియు నాయకులు ఆదిలాబాద్ జైలులో రిమాండ్ లో ఉన్న చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆయురారోగ్యాలతో, ఉండాలని వీలైనంత త్వరగా బెయిలు మంజూరు ఐ బయటకు రావాలని కోరుతూ 500 కొబ్బరికాయలు కొట్టి పోచమ్మ తల్లి కు మొక్కులు సమర్పించుకున్న బిఆర్ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

గురువారం, తెలంగాణ
26 ఫిబ్రవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# వెలుగుమట్ల భూదాన భూముల నిర్వాసితులకు అక్కడే ఇల్లు నిర్మించాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




**ఖమ్మం, ఫిబ్రవరి 24(నినాదం):** ఖమ్మం కొత్త కలెక్టర్ ఆఫీస్ పక్కన ప్రభుత్వ భూదాన భూముల్లో గత 13 సంవత్సరాల నుండి ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు భూములను పక్కా చేయాల్సింది పోయి సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం తో దాడి చేసి బుల్డోడుతో ఇల్లు నేలమట్టం చేయడం సరైంది కాదని, అదే ప్రభుత్వ భూమిలో పాక్కా గృహాలు నిర్మించి అన్ని సౌకర్యాలు కల్పించి వారికి ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాచర్ల భారతీయ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భూదాన ఉద్యమం సందర్భంగా వెలుగుమట్ల ప్రాంతంలో 140 7:48 49 సర్వే నెంబరులో భూదాన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. అట్టి ప్రభుత్వ భూమిలో నిరుపేదలైన ప్రజలు 2013లో ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. చుట్టుపక్కల చిన్నచిన్న పనులకు పోతూ బ్రతుకుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఆధారం లేని వారు కనుక ప్రభుత్వమే పక్కా పట్టాలి ఇచ్చి ఐదు లక్షల రూపాయలతో గృహాలు నిర్మించి చేయాల్సింది పోయి వారి ఇండ్లను కూల్చి నిర్వాసితుల మార్చడం సరైనది కాదని ఆయన అన్నారు. ఒకవైపున ప్రభుత్వం నిరుపేదలు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఉచిత హామీలు ఇస్తూ మరొకవైపు ఆధారం లేక ఇండ్లు వేసుకున్న వాళ్ళని అత్యంత క్రూరంగా కూల్చివేయటం సరైనది కాదు అని అన్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తుల పోద్బలంతో ఇది చేయటం పేదలకు అన్యాయం చేయటం అని ఆయన అన్నారు. కూల్చివేసిన స్థలాల్లో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ వేల ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలు ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం, 70 గజాల స్థలం ఇల్లు కట్టుకున్న పేదలపై నిర్బంధాన్ని విధించడం సరైంది కాదు అన్నారు. కూల్చివేసిన ఇళ్లకు వెంటనే నష్టపరియాలు ఇవ్వాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాసితులు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు అన్నీ కూడా సక్రమంగా ఇవ్వాలని, వస్తువులకి అన్నింటికీ కూడా నష్టపరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. ఈ భూదాన భూముల నిర్వాసితులకు సిపిఎం పార్టీ వారి పోరాటానికి అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆయన సందర్భంగా అన్నారు. పేదల పట్ల ప్రభుత్వాలు తీసుకున్న వైఖరిపై ఆయన మండిపడ్డారు. జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్యాణ వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై విక్రమ్, భూక్య వీరభద్రం, అంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండి పద్మ, మడుపల్లి గోపాలరావు, పెరుగు సత్యనారాయణ ఇతర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహాలను ప్రారంభించిన సునీల్ రెడ్డి



**ఆర్మూర్, ఫిబ్రవరి 25(నినాదం):** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఎనుగందుల లత ప్రసాద్ అనే నిరుపేద లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారుల కోరిక మేరకు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఇందిరమ్మ ఇండ్లను సునీల్ కుమార్ రెడ్డి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం జరిపించుకున్న ఇందిరమ్మ నిరుపేద లబ్ధిదారుల దంపతులకు, కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభించిన అనంతరం ప్రతి ఇంటి లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు. ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని,వారి కళ్లలో ఆనందం కనిపిస్తుందని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిపించుకున్న నిరుపేద లబ్ధిదారులకు సునీల్ కుమార్ రెడ్డి గృహప్రవేశ లబ్ధిదారులకు పుట్టింటి బిడ్డ చీరలను అందించి ఆనందోత్సల మధ్య ఇందిరమ్మ నూతన గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులను సైతం సంబరాల మధ్య గృహప్రవేశం పండగల జరుపుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ 3,500 ఇండ్లను నిర్మిస్తున్నామని, ఇంకా అర్హత కలిగిన పేద వారికి ఎన్నైనా ఇండ్లు మంజూరు చేస్తామని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు సుంకేట రవి, కమ్మర్పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య,వైస్ చైర్మన్ బుచ్చన్న, టౌన్ ప్రెసిడెంట్ సల్లూరి గణేశ్, బుచ్చి మల్లయ్య, రాజేంద్ర ప్రసాద్,జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## బోరు మోటర్ సీజ్ సీజ్... రూ.50వేల జరిమానా

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేశ్



**జవహర్ నగర్, ఫిబ్రవరి 25(నినాదం):** అనుమతులు లేకుండా ఇష్టా రీతనబోర్లు వేస్తే సహించేది లేదని వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేశ్ హెచ్చరించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ లో బుధవారం అక్రమంగా బోరు వేస్తున్నారని సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది వెళ్ళి బోర్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ బోరుబావిని తవ్వుకోవాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నిబంధలు అతిక్రమించిన బోరు మోటారు యజమానికి రూ. 50వేల జరిమానా వేసి బోరును సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందిపాల్గొన్నారు.

## ఢిల్లీలో రెండోవ రోజు యువజన కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో

### జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి




**ఖమ్మం, ఫిబ్రవరి 24(నినాదం ):** ఉదయ్ భాను ఛిబ్ ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆరోపిస్తూ, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఢిల్లీలోని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ తో పాటు తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రతిపక్ష స్వరాలను అణచివేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు, అక్రమ అరెస్టులను వెంటనే విరమించుకొని ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమం శాంతియుతంగా కొనసాగగా, పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు



**ఆర్మూర్, ఫిబ్రవరి 25( నినాదం):** బాల్కొండ నియోజకవర్గం లోని, పలు మండల కేంద్రాల్లో పలు వివాహ వేడుకల్లో టీజీఎండిసి రాష్ట్ర చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తోపాటు, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ పలు వివాహ వేడుకల కార్యక్రమాల్లో బుధవారం రోజున ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా మండలం రెంజల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజేశ్వర్ కుమారుడు రవితేజ వివాహానికి, వేల్పూర్ మండలం లోని అంక్సాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సుజిత్ రెడ్డి వివాహానికి, భీంగల్ మండల లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద బాలయ్య కూతురు భవాని, బాల్కొండ నియోజకవర్గం లోని కమ్మర్పల్లి మండల శివారు ప్రాంతంలో గల రుద్రంగి మండలానికి చెందిన రూపుల నాయక్ తండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు కుమారుడి రఘుపతి వివాహ వేడుకలకు, వీరితో పాటు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీను మాజీ శాసనసభ్యులు సైతం ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరుల వివాహ వేడుకలను తిలకించి, నూతన వధూవరులను ఆశీర్వదించి, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వారిని ఆశీర్వదించారు. వీరి వెంట బాల్కొండ నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరైన రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు



**ఆర్మూర్, ఫిబ్రవరి 25-( నినాదం):** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని శివారు ప్రాంతమైన, రాజన్న సిరిసిల్ల జిల్లా శివారు ప్రాంతంలో గల రుద్రంగి మండలం లోని మానాల గ్రామ పరిధిలో గల గుట్ట తండాలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలకు తాండవాసుల కోరిక మేరకు, టీజీ ఎం. డి.సి.చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు ముఖ్య అతిథిగా విచ్చేసి, తండా వాసుల గ్రామస్తుల సమక్షంలో, వేద పండితుల మంత్రోచ్ఛాల మధ్య జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపనలు గావించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపనలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సేవాలాల్ మహారాజ్ కు, జగదాంబ మాతకు ప్రత్యేక పూజలు జరిపి, వేద పండితులచే తీర్థప్రసాదాలు తీసుకొని, సేవాలాల్ మహారాజ్, అమ్మవారి కృప కటాక్షాలు తండావాసులపై, గ్రామస్తులపై ఉండాలని, పాడిపంటలతో, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని వారు వేడుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యేకు, మాజీ ఎమ్మెల్యేకు, రాష్ట్ర చైర్మన్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు, గ్రామస్తులు ముఖ్య అతిథిగా విచ్చేసిన నేతలకు శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ముఖ్య నేతలు, నాయకులు అమ్మవారికి, సేవాలాల్ మహారాజ్ కి పట్టు వస్త్రాలు అందజేసి ప్రత్యేక పూజలు వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ పసికందు మృతిపై

# ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

### శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలం

### బిజెపి నాయకులు గాజులరామారం

### మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం) :** నాగర్‌కర్నూల్ ఘటనలో రెండు నెలల పసికందు మృతి చెందడం కేవలం కొందరు వ్యక్తులు చేసిన దాడి మాత్రమే కాదు, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం, వైఫల్యానికి నిదర్శనమని బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆందోళన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మరి మల్లన్న జాతరలో జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ దాడికి పాల్పడ్డ ప్రధాన నిందితులు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారనే కారణంతోనే ప్రభుత్వం వారిని కాపాడటానికి ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇంత దారుణం జరిగినా, ప్రభుత్వం మౌనంగా ఉండటం నిందితులకు వత్తాసు పలకడమే కాకుండా పోలీసుల పక్షపాత వైఖరి నిదర్శనం అని వాపోయారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, బాధితులపైనే ఎదురు కేసులు పెట్టడం పోలీసుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ నేతల ఒత్తిడికి తలొగ్గి పోలీసులు బాధితులను వేధిస్తున్నారని పోలీసుల తీరును తప్పుపట్టారు.పసిబిడ్డ ప్రాణం పోవడానికి కారకులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు వెంటనే భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి, నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని వివరించారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంచుకోవాలి







- జిల్లా కలెక్టర్ ప్రవీణ్య
- సంగారెడ్డిలోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ సెంటర్‌లలో అవుట్‌గోయింగ్ శిక్షణార్థుల కోసం ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ కార్యక్రమం



**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 25 (నినాదం):** సంగారెడ్డి లోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ సెంటర్‌లలో అవుట్‌గోయింగ్ శిక్షణార్థుల కోసం ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్ . కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సంధర్భముగా డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ... ఆధునిక టెక్నాలజీతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ప్రారంభించిందని, ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఇంటర్‌ప్రెన్యూర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. పరిశ్రమల వాస్తవ పని పరిస్థితులపై అవగాహన కల్పించడం, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాల మెరుగుదల ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటే స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు . ప్రభుత్వ ఏ టి సి సెంటర్లు యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 13 విభిన్న ట్రేడ్స్‌కు చెందిన 279 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు. పరిశ్రమల ప్రతినిధులతో విద్యార్థులు ప్రత్యక్షంగా చర్చించి తమ సందేహాలకు సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు ఎంపిక చేసిన శిక్షణార్థులకు ఆఫర్ లెటర్లు అందజేశారు. ఎంపికైన వారికి రూ. 10,000 నుండి రూ. 15,500 వరకు స్టైపెండ్తో ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉప డైరెక్టర్ ఎస్. రాజా, ప్రభుత్వ ఐటీఐ సంగారెడ్డి ప్రిన్సిపాల్ డి. తిరుపతి రెడ్డి, ప్రభుత్వ ఐటీఐ పటాన్‌చెరు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, రాజుడఖీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, ఏటీవో కలీమ్ బెగ్, టీవోలు మహేష్ రాఘవేంద్ర బిల్లా, ఈ.ఎస్. కళ్యాణి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి ఏటీసీ సెంటర్‌లో నిర్వహించిన ఓజేటీ కార్యక్రమంపై విద్యార్థుల స్పందన. సంగారెడ్డి ప్రభుత్వ ఐటీఐ లో రెండో సంవత్సరం చదువుతున్న శిక్షణార్థి మంజునాథ్ మాట్లాడుతూ, సంగారెడ్డి ఏటీసీ సెంటర్‌లో ఓజేటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. 1) ఓజేటీలో మహేంద్ర సంస్థ ప్రతినిధులు అందించిన శిక్షణ తమకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. క్రమశిక్షణ, పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్స్ నియోగం, భద్రతా నిర్వహణ విధానాలు వంటి ముఖ్య అంశాలను ప్రాక్టికల్‌గా నేర్చుకునే అవకాశం లభించిందని అన్నారు. 2) విద్యార్థి మంగలి యశ్వంత్ మాట్లాడుతూ, ఒకవైపు చదువు కొనసాగిస్తూనే, మరోవైపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓజేటీ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్నాము. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతోంది. చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు నిర్వహణ

### దుబ్బాక సిఐ




**దుబ్బాక ఫిబ్రవరి 25 (నినాదం):** జిల్లా బౌగోళిక పరిస్థితులను అర్థం చేసుకోవడంతో పాటు ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకే రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్(కవాతు) నిర్వహించినట్లు దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.రాజేష్ తెలిపారు. బుధవారం దుబ్బాక పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత ఘర్షణలు, శాంతి భద్రతల సమస్యలు వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపు చేయడంలో స్థానిక పోలీసులకు రాపిడ్ యాక్షన్ బలగాలు సహకరిస్తాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి గురించి ఏదైనా సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ సరస్వతి, దుబ్బాక ఎస్సై కీర్తి రాజు, ఆర్ఎఎఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టిఎఫ్‌సి టీమ్ దాడులు

- రెండు చోట్ల తనిఖీలు
- 73 మద్యం బాటిళ్లు స్వాధీనం



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25 (నినాదం):** ఎయిర్ పోర్టు నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణిపై ఎస్ టి ఎఫ్ సి టీమ్ దాడులు చేపట్టింది. బుధవారం శంషాబాద్ రోడ్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మంజు సిబ్బంది కలిసి 30 మద్యం బాటిల్లను సాధ్యం చేసుకొని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.పహాడ్ షరీఫ్ ప్రాంతంలో సీఐ నాగరాజు సిబ్బంది కలిసి 43 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ, గోవా, హర్యానా ఇతర ప్రాంతాల నుంచి విమానాల ద్వారా ఈ మద్యం తీసుకు వచ్చినట్లు విచారణలో వెల్లడయింది. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను శంషాబాద్, మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లలో అప్పగించమని సిఐ నాగరాజు తెలిపారు.

గురువారం, తెలంగాణ
26 ఫిబ్రవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పేదలకు ఇల్లు నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్



**కల్వకుర్తి ఫిబ్రవరి 25 (నినాదం) :** పేదల కల నెరవేరేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ అన్నారు. బుధ వారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటి నిర్మాణాలను కౌన్సిలర్ నాజియా మక్బూల్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్దిదారుడు దస్తి ఈదన్నకు రెండవ విడత బిల్లు మంజూరు,మత్తమల్ల అలివేలుకు చివరి బిల్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 18వ వార్డులో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ విజయ్, కాలనీవాసులు హాజీ,ఆమేర్,తదితరులు పాల్గొన్నారు.

## ఐతమోని సత్తయ్య మృతి బాధాకరం



**చింతపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం)** మండలం లోని తీదేడు గ్రామానికి చెందిన ఐతమోని సత్తయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం తీదేడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఐతమోని సత్తయ్య మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి 5 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన తమవంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేలపట్ల మురళి, గుణమోని శ్రీనివాస్, గంటల నరేష్, ఐతమోని వెంకటయ్య, సందే బిక్షం, ఐతమోని భరత్ తదితరులు ఉన్నారు.

భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్‌కు ఘన సన్మానం

### భారత పరిపాలనా సేవ (ఐఏఎస్) పదోన్నతిపై అభినందనలు వెల్లువ



**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం ):** భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లైఫ్ మెంబర్‌గా ఉన్న జి .వి .శ్యామ్ ప్రసాద్ లాల్ భారత పరిపాలనా సేవ (ఐఏఎస్) పదోన్నతి పొందిన సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మేయర్ ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షత వహిం చారు. ఉపాధ్యక్షులు మనోహర్, చీటి రామారావు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన యాదగిరి సునీల్ రావు , శ్యామ్ ప్రసాద్ లాల్ పదోన్నతిపై హర్షం వ్యక్తం చేస్తూ, కరీంనగర్ జిల్లా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. ఆయన ఏ పదవిలో ఉన్నా ప్రజల మన్ననలు పొందే విధంగా కర్తవ్యనిష్ఠతో పనిచేసే వ్యక్తి అని ప్రశంసించారు.సన్మానానికి ప్రతిస్పందించిన శ్యామ్ ప్రసాద్ లాల్ , ఈ గౌరవానికి అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భగత్ నగర్ తన సొంత ప్రాంతమని, అక్కడి ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఏ బాధ్యత వచ్చినా ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.

## భైంసాలో ప్రమాద హెచ్చరికల బోర్డు ఏర్పాటు

### అప్రమత్తంగా డ్రైవ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చు

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) ఫిబ్రవరి25.( నినాదం ):** రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన “అరైవ్ అలైవ్ -- 2026” కార్యక్ర మంలో భాగంగా ఈరోజు భైంసా పట్టణంలోని బస్‌డిపో సమీపంలో ఉన్న గడ్డేన వాగు వంతెనపై ప్రమాద హెచ్చరిక బోర్డును పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. కొన్ని రోజుల క్రితం ఇదే వంతెనపై ప్రమాదం జరిగి నలుగురు మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకొని, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కావున వాహనదారులు ఈ వంతెన ప్రాంతంలో వేగాన్ని తగ్గించాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,అప్రమత్తంగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు.

## వ్యవసాయ యంత్ర పరికరాల అందజేత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో సబ్ మిషన్ ఆన్ అగ్రి కల్చర్ మేకనైజేషన్ పథకం ద్వారా మంజూరైన వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను బుధవారం రైతులకు అందజేసినట్లు మండల వ్యవసాయ అధి కారి పి. ప్రేమలత తెలిపారు. బుధ వారం 7 పెట్రో ల్ పంపులు, 2 రోటోవేటర్లు పంపిణి చేసామని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మం ద్వారా రైతులకు వ్యవసాయానికి సంబంధించిన వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలు, రోటవేటర్లు, కల్టీవేటర్లు, ఫ్లౌలు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, బేలర్ ( వరి గడ్డి కట్టలు కట్టే మిషన్ ) పెట్రోల్ పంపులు ( మందు కొట్టె డబ్బా), బ్యాటరీ పంపులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పెండోర్ ప్రేమలత తెలిపారు. కౌటాల మండలానికి 12 రోటోవేటర్లు,31 పెట్రోల్ పంపులు, 78 బ్యాటరీ పంపులు,2 విత్తనాలు వేసే గొర్రులు, 13 కల్టీవేటర్, ఫ్లౌలు, ఒక పవర్ వీడర్, 2 పవర్ టిల్లర్లు,3 బ్రష్ కట్టర్లు అలాట్ అయ్యాయని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ అలాగే జనరల్ రైతులకు 40 శాతం సబ్సిడీ రైతులకు యంత్ర పరికరాలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఇంకా వ్యవసాయ పరికరాలు అవసరం ఉన్న రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయం ను లేదంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదిం చాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రేమలత వ్యవసాయ విస్తరణ అధికారులు అంజన్న , ఘన్ శ్యామ్, రేష్మిత మరియు వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పలు ప్రజా సమస్యలపై సమావేశం

### ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 25(నినాదం):** మల్కాజిగిరి డివిజన్ లోని పలు ప్రజా సమస్యలపై బుధవారం మాజీ కార్పొరేటర్ శ్రవణ్ బలరాం నగర్ వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్ తో వాజ్పేయి నగర్ లోని తన కార్యాలయంలో సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ఇటీవల మంజూరు చేయబడిన భూగర్భ డ్రైనేజీ పనులు ఇంకా పూర్తి కాలేదని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అనేకచోట్ల పాడైపోయిన మెన్ హోల్డ్ సగం విరిగిపోయిన మాన్ హోల్ కవర్లు దర్శనమిస్తున్నాయని వాటిని బాగు చేయాలని, మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని రానున్న వేసవిలో రిజర్వాయర్ల మోటార్ల సమస్య తలెత్తకుండా ఉన్నతాధికారులతో తగిన చర్యకై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవి, మురళి, లక్ష్మన్ యాదవ్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ నో పెట్రోల్: సీఐ వెంకటేశ్వర్లు

**మహదేవపూర్ ఫిబ్రవరి 25, (నినాదం):** నో హెల్మెట్ నో పెట్రోల్ అంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుల్లో సిఐవెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్ లు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై పెట్రోల్ కు వస్తె బంకుల్లో వాహనాలకుపెట్రోల్ పోయవద్దని బంకు యజమానులకు సూచించారు. జీవితం అమూల్యమైనదనిజాగ్రత్తలు పాటిస్తూ జీవితాన్ని కాపాడుకోవాలని రిస్కులో పడేసుకోవద్దని ఈసందర్భంగా బంకు వచ్చిన పలువురు ద్విచక్ర వాహనదారులకు సిఐ ఎస్ఐలువివరించారు. ఈ కార్యక్రమంలో బంకు యజమాని చల్ల తిరుపతిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంత్రిపై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకునేదే లేదు కాంగ్రెస్ నాయకులు

### ఖబర్దార్ బిఆర్ఎస్ నోరు అదుపులో పెట్టుకోవాలి వైస్ చైర్మన్ వినయ్ కుమార్





**చెన్నూర్ ఫిబ్రవరి 25(నినాదం)::** చెన్నూరు పట్టణంలో పత్రికా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు బి ఆర్ఎస్ నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బి ఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మంత్రి వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోసారి మా కాంగ్రెస్ పార్టీ నాయకుల పై కానీ, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వివేక్ వెంకటస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించరూ మొన్న క్యాతనపల్లిలో ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్లిన మంత్రి కారు పైన మీ నాయకుడు బాల్క సుమన్ దాడి చేశాడు అందుకే శిక్ష అనుభవిస్తున్నారు తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదని అన్నారు మాజీ కౌన్సిలర్ రెవెల్లి మహేష్ పై విర్చుకో పడ్డ కాంగ్రెస్ కౌన్సిలర్ లు నాయకులు మద్యం అమ్ముకుని వ్యక్తివి నువ్వు నోరు అదుపులో పెట్టుకో లేకపోతే రానున్న రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించరూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఇంటర్ మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం

### హాజరు శాతం 96.90% : జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 25 , (నినాదం):** జిల్లాలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు.మొత్తం 18,179 మంది విద్యార్థులకు గాను 17,616 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 16,438 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 1,178 మంది విద్యార్థులు ఉన్నారు.మొత్తం 563 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అందులో జనరల్ కోర్సుకు చెందిన 414 మంది, వృత్తి కోర్సుకు చెందిన 149 మంది విద్యార్థులు ఉన్నారు.మొత్తం హాజరు శాతం 96.90%గా నమోదైంది. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/డిఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 4 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు 11 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

## ఎల్లమ్మబండలో 14 తులాల బంగారం అపహరణ

**ఆధునిక సాంకేతిక ఆధారాలతో కేసులు చేదించిన పోలీసులు. తాళాలు వేసి తాళం చేయను ఇంటి బయట పెట్టొద్దని సూచించిన జగద్గిరిగుట్ట పోలీసులు.**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం )** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో 14 తులాల బంగారం అపహరణ కేసు వెలుగుచూసింది. తాళం చెవిని డ్రమ్ కింద దాచిన విషయాన్ని గమనించిన నిందితుడు దాచిన తాళం చెవులు తీసుకొని ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల నగలు దోచుకున్నాడు. తిరిగి వచ్చిన ఇంటి యజమానులు ఇంట్లో దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు ఆధునిక సాంకేతిక ఆధారాలతో నిందితుడు శంకర్ను అరెస్ట్ చేసి బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట పోలీసులు మాట్లాడుతూ ఊర్లకు వెళ్లే సమయంలో తాళాలు వేసి వాటికి సంబంధించిన తాళం చెరువులను బయట దాచవద్దని పోలీసులు సూచించారు.

## తాడిచెర్ల భూ నిర్వాసితులకు ఊరట

### ఇళ్ల సేకరణకు జెన్కో సీఎండీ హామీ

**- మంత్రి శ్రీధర్ బాబు చొరవతో సచివాలయంలో కీలక భేటీ, సమస్యకు శాశ్వత పరిష్కారం**
**- సర్పంచ్ బండి స్వామి ఉప ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు నాయకత్వంలో వార్డ్ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయకత్వంలో ఫలించిన బాధితుల పోరాటం**



**మల్హర్ ఫిబ్రవరి 25 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ గనుల ప్రభావిత ప్రాంతంలో (డేంజర్ జోన్) నివసిస్తున్న భూనిర్వాసితుల ఎనిమిదేళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడనుంది. గనుల బ్లాస్టింగ్ జోన్ పరిధిలోని ఇళ్లను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని జెన్కో సీఎండీ ఎన్. హరీష్ స్పష్టమైన హామీ ఇచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో హైదరాబాద్ సచివాలయంలో బుధవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.మహిళల పోరాటం.. సర్పంచ్ చొరవ గత ఎనిమిదేళ్లుగా ప్రాణాపాయ స్థితిలో నివసిస్తున్న తాడిచెర్ల ప్రజలు,ముఖ్యంగా మహిళలు ఇటీవల గడిచిన వారం రోజులలోనే రెండుసార్లు గనుల పనులను అడ్డుకుని తమ నిరసనను గట్టిగా వినిపించారు. ఈ క్రమంలో సర్పంచ్ బండి స్వామి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు మహిళలకు సర్దిచెప్పి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విజయం సాధించారు. హైదరాబాద్‌కు సుమారు 30 మంది గ్రామస్తులతో కలిసి వచ్చిన సర్పంచ్, మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించి ఈ సమావేశం ఏర్పాటు అయ్యేలా చేశారు. కీలక నిర్ణయాలు సమావేశంలో సీఎండీ హరీష్ మాట్లాడుతూ.. 2011-12 సర్వే ప్రాతిపదికన భూనిర్వాసితులకు పరిహారం మరియు పునరావాసం కల్పిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో ఎనిమిదేళ్లుగా భయం గుప్పిట్లో బతుకుతున్న బాధితుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.తమకు అండగా నిలిచిన మంత్రికి, సర్పంచ్‌కు భూనిర్వాసితులు మరియు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎన్ఆర్‌జీఈఏస్ రాష్ట్ర కౌన్సిలర్ దండు రమేష్, సర్పంచ్ బండి స్వామి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు, కేసారపు చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్, మాజీ సర్పంచ్ దన్నపునేని అశోక్ రావు, వార్డు సభ్యులు పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, ఇందారపు చంద్రయ్య, ఇందారపు సారయ్య, ఇందారపు శ్యామల శ్యాం కుమార్, కాంగ్రెస్ యూత్ నాయకులు బండి రణధీర్ రావు,తాడిచర్ల భూ నిర్వాసితులు కేసరపు రవి, ఆర్ని ఉదయ్, తాండ్ర మల్లేష్, మహిళలు, జంజర్ల విజ్జక్క, కుర్రి దేవక్క, చాట్ల పెల్లి రాజలక్ష్మి, చాట్లపల్లి లక్ష్మి, బూడిదలక్ష్మీ, బీర్నేని బానేషా, కాజీపేట స్వప్న, దేవర గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా నే అభివృధి సాధ్యం

### - దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన తాండ్ర మల్లేష్



**మల్హర్ ఫిబ్రవరి 25 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు, సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన తాండ్ర మల్లేష్, తాడిచెర్ల మంథని నియోజకవర్గం లో దుద్దిల్ల శ్రీధర్ బాబు, ద్వారా నే అభివృధి సాధ్యమని 2013 సంవత్సరంలో ఓపెన్ కాస్టులో భూములకు నష్టపరిహారం చెల్లించడం వారి ద్వారానే జరిగింది ఇప్పుడు డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్ల కు, భూములకు నష్టపరిహారం ఇప్పించే సత్తా ఉన్న నాయకుడని ప్రజల మేలుకోరే మనసున్న నాయకుడని నమ్మి తిరిగి మాతృ పార్టీయైన కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఇట్టి విషయంలో సహకరించిన శ్రీ అయిత ప్రకాష్ రెడ్డి, చైర్మెన్, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిమెంబర్ దండు రమేష్, మాజీ సర్పంచ్ దనపునేని అశోక్ రావు, సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, కేసరపు చంద్రయ్య, ఇందారపు చంద్రయ్య , ఇందారపు శివకుమార్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నో హెల్మెట్ నో పెట్రోల్: సీఐ వెంకటేశ్వర్లు



**మహదేవపూర్, ఫిబ్రవరి 25, (నినాదం):** రోడ్డు సేఫ్టీ వారోత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పెట్రోల్ బంకుల వద్ద సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అంశాల మీద యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బంకు యజమానులకు సూచించారు. హెల్మెట్ లేకుండా వచ్చే వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని ,ఎక్కువ స్పీడుగా వాహనాలు నడపవద్దని పెట్రోల్ కు వచ్చిన వారికి తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, బంకు యజమాని చల్ల తిరుపతిరెడ్డి తోపాటు పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**చేవెళ్ల ఫిబ్రవరి 25 (నినాదం):** కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. షాబాద్ సీఐ కాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం తిమ్మారెడ్డి గూడ గ్రామానికి కురుమ సత్తయ్య తండ్రి లెట్ రామయ్య. వయస్సు: 40 సంవత్సరాలు (కులం బిసి కురుమ) వృత్తి వ్యవసాయం, సావిత్రికి సత్తయ్య కు 25 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి కూతురు కొడుకు, కూతురు ఉన్నారు...సత్తయ్య తండ్రి రామయ్యకు ఇద్దరు కొడుకులు ఐదుగురు కూతుళ్లు ఉన్నారు.. సత్తయ్య తోబుట్టులు (ఆడపడుచులు) వారి తండ్రి ఆస్తిలో వాటకావాలని కోర్టులో కేసు వేశారని, భూమిని తోబుట్టువులకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. 25-2026 రోజున అంజాద ఎనిమిది గంటల సమయంలో సత్తయ్య ఆడపడుచులు భూమి కబ్జా ఇవ్వాలని ఫోన్ చేశారు..భూమి (కిరికిరి) వివాదంలో ఉందని సరిచేసుకునన్న తర్వాత కబ్జా ఇస్తానని తెలిపారు.. ఈ టెన్షన్ లో సత్తయ్య మద్యం సేవించి ఇంటికి వెళ్లి భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. సావిత్రి భర్తకు దాదాపు 11:00 గుటలకు ఇంటికి వచ్చి తిని వెళ్ళమని ఫోన్ చేసిందని కాని ఇంటికి రాలేదు. ఆ తర్వాత మధ్యాహ్నం 2:30 నిమిషాల సమయంలో పొలం వద్ద వేప చెట్టుకు డ్రిప్ పైపుతో ఉరివేసుకొని ఉన్నాడని, మేకలు కాసే వాళ్ళు, నా కుమారుడు వినయ్ కు ఫోన్ చేసి తెలపగ, వెంటనే నేను గ్రామస్తులతో పొలం వద్దకు చేరుకుని, చెట్టుకు వేలాడుతున్న భర్తను కిందికి దింపి చూడగా చనిపోయాడని తెలిపారు.. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 25 (నినాదం) :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు కల్వకుర్తిలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం పరీక్షలకు విద్యార్థులు ఉత్సాహంగా పరీక్ష సమయాన్ని కన్నా ముందే సెంటర్ వద్దకు చేరుకున్నారు. పట్టణంలో మొత్తం ఏడు పరీక్ష కేంద్రాలలో 1700 మంది విద్యార్థులు కేటాయించగా 1642 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ రాంరెడ్డి తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయడంతో పాటు మహిళా పోలీసులు విధుల్లో పాల్గొన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రిని పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించలేదు. విద్యార్థినీ, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షాల్లోకి పంపించారు. సీసీ కెమేరాల నిఘా మధ్య ఇంటర్ తొలి పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

## బొమ్మకల్‌లో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

### రెండు ట్రాక్టర్లు స్వాధీనం నిందితులు అదుపులోకి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 25(నినాదం ):** కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో నిర్వహించిన గస్తీ సందర్భంగా బొమ్మకల్ గ్రామం ఫ్లైఓవర్ వంతెన వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు.బొమ్మకల్‌కు చెందిన దుండుగోల రవి తన యజమాని సుద్దాల పరశురాములు ఆదేశాల మేరకు, అలాగే మ్యాదరవేణి రాములు తమ ట్రాక్టర్లలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే నిందితులను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం న్యాయస్థానానికి తరలించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్‌పోలీస్‌స్టేషన్‌ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు...



**మంథని ఫిబ్రవరి 25 (నినాదం):** ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి.మొదటి రోజు తెలుగు, హిందీ..సంస్కృతం,.. ఉర్దూ..పరీక్షలు జరి గాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికల కళాశాలలో మొత్తం 208 మంది విద్యార్థులకు గాను 202 మంది హజరయ్యారు. బాలుర కళాశాలలో 158 మందికి గాను 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

## సీఎం కప్ కరాటే పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ





**మంచిర్యాల ఫిబ్రవరి 25(నినాదం):** ఈనెల 21నుంచి 24వ తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీలలో మంచిర్యాల జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. నస్పూర్‌కి చెందిన అన్విత 59 కేజీల విభాగంలో కాంస్య పతకం, బెల్లంపల్లికి చెందిన ఏ అభిషేక్ o75 విభాగంలో కాంస్య పతకం, సాధించారు. జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివ మహేష్, (డి వై ఎస్ ఓ )హనుమంతు రెడ్డి , జిల్లా కరాటే సభ్యులు వి. రవి అవుల రాజనర్సు అభినందించారు.

## కళాశాల విద్యార్థినిలకు ఏఎమ్మార్ బస్సు ద్వారా ఉచిత సేవలు



**మల్హర్ ఫిబ్రవరి 25 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఇంటర్ పరీక్ష కేంద్రానికి కస్తూరిబ్బా, మోడల్ స్కూల్, తాడిచెర్ల జూనియర్ కళాశాల విద్యార్థులకు తాడిచెర్లలో ఏఎమ్మార్ కంపెనీ బస్సు ద్వారా ఉచితంగా సేవలందిస్తున్నారు. పరీక్షలు ముగిసేవరకు ఈ సేవలు కొనసాగుతాయని తెలియజేశారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**అల్వాల్, ఫిబ్రవరి 25 (నినాదం):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి ఫస్ట్ ఇయర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి అల్వాల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలకు సకాలంలో విద్యార్థులు పరీక్షల సెంటర్లకుకు హాజరైనారు శ్రీచైతన్య,నారాయణ ,వైభవ్, ఇతరత్రా కాలేజీలలో పరీక్ష కేంద్రాలు నిర్వహించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గురువారం । తెలంగాణ
26 ఫిబ్రవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## నేడు అమరచింతలో మంత్రి వాకిటి శ్రీహరి పర్యటన



**అమరచింత, ఫిబ్రవరి 25, (నినాదం):** అమరచింత మండలంలోని నాగల్ కడుమూర్ గ్రామంలో నేడు రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిడి పర్యటిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ తెలిపారు. గ్రామంలో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్స వంలో మధ్యాహ్నం మూడు గంటలకు మంత్రి పాల్గొంటారని తెలిపారు. మంత్రి వెంట టిపిసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మేన్ కేశం నాగరాజు గౌడ్ హాజరవు తారని పేర్కొన్నారు. మంత్రి కార్యక్రమానికి మండలం లోని వివిధ గ్రామాల అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగల్ విండో డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు .

## కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించిన అధికారులు



**వలిగొండ, ఫిబ్రవరి 25 (నినాదం):** మండలంలోని లోతుకుంటలో గల కస్తూరిబా బాలికల పాఠశాలను స్థానిక అధికారులు ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, ఎంఈఓ భాస్కర్ లు బుధవారం సందర్శించారు. ఈ సందర్భముగా వారు విద్యార్థులకు అందిస్తున్న భోజనం పరిమానం, నాణ్యత, ఉపాధ్యాయుల పని విధానం తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి పరీక్షల పట్ల విద్యార్థులు తీసుకోవలిసిన జాగ్రతలను వివరించారు. 10వ తరగతి పరీక్షలలో ఉన్నత మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. వాటితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చమ్మ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**వలిగొండ, ఫిబ్రవరి 25 (నినాదం):** మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గంగారం రమేష్ మాతృమూర్తి గంగారం బుచ్చమ్మ మృతి చెందారు. బుధవారం బిఆర్ఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, సర్పంచులు పనుమటి మమతా నరేందర్ రెడ్డి, ఆవుల నర్సింహా, బొడిగె లింగస్వామి, మోటే జంగమ్మ లింగస్వామి, పల్సం రమేష్, కొమిరెల్లి బాలకృష్ణా రెడ్డి, నర్సింహా, మహేష్, సత్యనారాయణ, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష

**వలిగొండ, ఫిబ్రవరి 25 (నినాదం):** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు పరీక్ష కేంద్రం సిఎస్ పరుశరాములు మంగళవారం తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షకు 292 మంది విద్యార్థులకు గాను 286 మంది విద్యార్థులు పరీక్షలు హాజరై 6 గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన

### సర్పంచ్ ఏర్పుల వెంకటేశం



**వలిగొండ, ఫిబ్రవరి 25 (నినాదం):** మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో బుధవారం వేములకొండ నుండి చిత్తాపురం వెళ్లే రోడ్డుకు సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాడిగళ్ల రామనర్సింహా, అంబటి గిరిబాబు, కట్ట జ్యోతి అశోక్, పులిపలుపుల అండాలు మల్లేశం, బత్తుల సువర్ణ మల్లేశం నాయకులు ఎలగందుల కృష్ణమూర్తి, షేక్ రసూల్, పులిపలుపుల రాములు, పులిపలుపుల మల్లేశం, ఏర్పుల యాదయ్య,కాడిగళ్ళ లింగయ్య, ఇంజమూరి లక్ష్మణ్, అంబాల ఊషయ్య, పులిపలుపుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యం...

### సన్మానంతో మరింత బాధ్యతలు పెరిగిన కార్పొరేటర్

**కార్పొరేటర్ నిమ్మ రాజుల రజిని రవికి ఘన సన్మానం**

**మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సత్కారం**



**గోదావరిఖని ఫిబ్రవరి 25 (నినాదం):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 29 వ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధించిన నిమ్మ రాజుల రజిని రవిని మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన ఈ అభినందన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావ రణంలో జరిగింది. సేవా దృక్పథంతో ముందుకు... అభివృద్ధే లక్ష్యం,ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొ రేటర్ రజిని రవి, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 29 వ డివిజన్ అభివృద్ధి, పారిశు ద్ధ్యం, మౌ లిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చా రు.పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో నగర శుభ్రతకు కట్టుబాటు,కార్యక్రమంలో శానిటే షన్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సూపర్వైజర్ తది తర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. డివి జన్‌లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పని చేస్తామనివారు తెలిపారు. కార్పొరేటర్ నాయ కత్వంలో శుభ్రమైన, సక్రమమైన డివిజన్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు

**.ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం**

సన్మాన కార్యక్రమం సందర్భంగా పుష్పగుచ్ఛాలు, శాలువాలతో కార్పొరేటర్‌ను సత్క రించారు. ఈ ఘన సన్మానం 29 వ డివిజన్ ప్రజల్లో కొత్త ఆశలు నింపింది. ప్రజా సేవకు అంకితభావంతో ముందుకు సాగుతున్న నిమ్మ రాజుల రజిని రవికి స్థానికులు అభినం దనలు తెలియజేశారు. 29 వ డివిజన్‌లో అభివృద్ధి కొత్త అధ్యాయానికి ఇది శ్రీకారం చుట్టిందని స్థానికులు అభిప్రా యపడ్డారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని బలవన్మరణం

## వసంత మృతి వెనుక వీడని మిస్టరీ..?

## ప్రియుడి ఆత్మహత్యే కారణమా?

**నిర్మల్ ప్రతినిధి, (బాసర) ఫిబ్రవరి25.( నినాదం):** విద్యాకుసుమాలు వికసించాల్సిన నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ బుధవారం ఉదయం ఒక్కసారిగా శోకసంద్రంగా మారింది. వనపర్తి జిల్లాకు చెందిన వసంత అనే 19 ఏళ్ల విద్యార్థిని, ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతూ హాస్టల్ గదిలో ఉరివేసుకుని ప్రాణాలు విడవడంతో తోటి విద్యార్థులంతా నివ్వెరపోయారు. ప్రతిరోజూ లాగే విద్యార్థినులందరూ ఉదయాన్నే క్లాసులకు వెళ్లగా, యమునా హాస్టల్‌లోని తన గదిలో వసంత విగతజీవిగా వేలాడుతూ కనిపించడం తీవ్ర కలకలం రేపింది. గదిలో వసంతను గమనించిన సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించి, ఆమె అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడంతో వర్సిటీ ప్రాంగణం మొత్తం విషాదఛాయలు అలుముకున్నాయి.

**ప్రేమ వ్యవహారం.. షాకింగ్ మలుపులు**

ఈ ఆత్మహత్య వెనుక గల కారణాలను విశ్లేషిస్తున్న పోలీసులకు విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. వసంత గత ఐదేళ్లుగా గణేష్ అనే యువకుడితో గాఢమైన ప్రేమలో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. మంగళవారం రాత్రి గణేష్ నుంచి ఆమెకు ఫోన్ కాల్ రావడం, ఆ తర్వాత జరిగిన సంభాషణ ఆమెను తీవ్ర మనోవేదనకు గురిచేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఈ కథనంలో అత్యంత



విషాదకరమైన మలుపు ఏంటంటే, వసంతతో మాట్లాడిన కొద్దిసేపటికే గణేష్ హైదరాబాద్‌లోని ఒక హాస్టల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన ప్రియుడు బలవన్మరణానికి పాల్పడ్డాడన్న విషయం తెలుసుకున్న వసంత, ఆ తీవ్ర దుఃఖాన్ని తట్టుకోలేకపోయిందని పోలీసులు భావిస్తున్నారు. ఆమె మొదట కత్తితో తన చేతిపై మరియు మెడపై గాట్లు పెట్టుకుని తీవ్రంగా గాయపరచుకున్నట్లు, ఆ తర్వాతే హాస్టల్ గదిలో ఉరివేసుకుని మరణించినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

**విద్యార్థుల ఆగ్రహం.. వీసీ ఛాంబర్ ముట్టడి**

వసంత మృతదేహంపై ఉన్న కత్తి గాట్లు చూసిన తోటి విద్యార్థులు ఒక్కసారిగా ఆగ్రహంతో ఊగిపోయారు. కేవలం ప్రేమ వ్యవహారం అని చెప్పి ఈ కేసును మరుగున పడేయవద్దని, ఆ గాయాలకు గల అసలు కారణాలను నిష్పక్షపాతంగా విచారించాలని డిమాండ్ చేశారు. పోలీసులు చెబుతున్న కథనంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వందలాది మంది విద్యార్థులు వీసీ ఛాంబర్‌ను ముట్టడించారు. సరైన కారణం చెప్పే వరకు కదిలేది లేదని భీష్మించుకోవడంతో వర్సిటీ ఆవరణలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో భారీగా పోలీసు బలగాలను మోహరించాల్సి వచ్చింది. విద్యార్థిని మృతికి చదువుల ఒత్తిడి కారణమా లేక మరేదైనా వేధింపులు ఉన్నాయా అన్న కోణంలో కూడా స్పష్టత ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**పోలీసుల లోతైన దర్యాప్తు**

ఈ జంట మరణాలకు గల అసలు ప్రేరణ ఏంటి, వారి బంధానికి కుటుంబ సభ్యులు అంగీకరించలేదా లేక ఇతర వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు ప్రస్తుతం లోతైన దర్యాప్తు జరుపుతున్నారు. వీరిద్దరూ బంధువులే అయినప్పటికీ వారిని దూరం పెట్టాలనుకోవడానికి గల కారణాలేంటని పోలీసులు ఆరా తీస్తున్నారు. గణేష్ చివరి ఫోన్ కాల్‌లో ఏం చెప్పాడు, వారి మధ్య ఎలాంటి సంభాషణ జరిగింది అనే విషయాలను తెలుసుకోవడానికి ఫోన్ కాల్ డేటాను విశ్లేషిస్తున్నారు. చదువుల ఒత్తిడి కంటే వ్యక్తిగత సమస్యలే ప్రాణం తీశాయని అధికారులు చెబుతున్నప్పటికీ, విద్యార్థులు మాత్రం పూర్తిస్థాయి విచారణ జరగాలని పట్టుబడుతున్నారు. ఈ విషాద ఘటన అటు బాసర క్యాంపస్‌లో, ఇటు మృతుల స్వగ్రామాల్లో తీరని వేదనను మిగిల్చింది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





**నిర్మల్ ప్రతినిధి, (మామడ) ఫిబ్రవరి25.** (నినాదం): మామడ మండల కేంద్రంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు మామడ గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రూ. 10 లక్షలతో వా.ఎ.+ (ఎ.వా)భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వా.ఎ.+ (ఎ.వా) వర్క్ షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలో అకాల వర్షాలు, వడగళ్ళ వర్షాల కారణంగా ఎంత మేరకు పంట నష్టం వాటిల్లిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ సురేందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్, సీనియర్ నాయకులు బాపు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండ్ర రాజారెడ్డి, మండల అధ్యక్షులు రంజిత్, తో పాటు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాగితాలకే పరిమితమైన 74వ రాజ్యాంగ సవరణ..!

**మూడు దశాబ్దాల మోసం!**

**(?గాంధీజీ కన్న 'గ్రామ స్వరాజ్యం' గాలిలో కలిసిన వేళ: అధికార దాహానికి బలి అవుతున్న వ్యవస్థ!)**

భారతదేశం ప్రపంచ యవనికపై ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా వెలుగొందుతున్న వేళ, మన దేశ అభివృద్ధికి చోదక శక్తులుగా మారాల్సిన నగరాలు నేడు అనాథలయ్యాయి. దేశ రాజధానిలో ఆధిపత్యం కోసం, రాష్ట్రాల గద్దెలపై పట్టు కోసం సాగుతున్న రాజకీయ రణక్షేత్రంలో.. సామాన్యుడికి అతి సమీపం లో ఉండే స్థానిక సంస్థలు మాత్రం ప్రాణం లేని బొమ్మల్లా మారుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశ సమగ్రత పేరిట కేంద్రీకృత వ్యవస్థకు ప్రాణం పోసిన మన పాలకులు, కాలక్రమేణా ఆ వ్యవస్థనే ఒక అస్త్రంగా మార్చుకుని క్షేత్రస్థాయి స్వయంప్ర తిపత్తిని గొంతు నులిమేశారు. ముప్పై ఏళ్ల క్రితం రాజ్యాంగంలో చేసిన చట్ట సవరణలు ఒకప్పుడు ఆశాకిరణాల్లా కనిపించినా, నేడు తిరిగి చూసుకుంటే అవి కేవలం పాలకుల చేతుల్లో కాగితపు పులులుగానే మిగిలిపోయా యి. గాంధీజీ కన్న కలల 'గ్రామ స్వరాజ్యం' నేడు కేవలం ఎన్నికల ప్రసంగాలకే పరిమి తమై, అధికార దాహానికి బలి అవుతుండటం మన ప్రజాస్వామ్యానికే ఒక మాయని మచ్చ.

**రాష్ట్రాల పెత్తనం – ప్రజాస్వామ్య విఘాతం**

అధికార వికేంద్రీకరణ గురించి వేదికలపై గంభీర ఉపన్యాసాలు దంచే రాష్ట్ర ప్రభుత్వాలు, క్షేత్రస్థాయికి వచ్చేసరికి తమ అసలు రంగు బయటపెట్టుకుంటున్నాయి. కేంద్రం తమ హక్కులను హరిస్తోందని, రా ష్ట్రాల స్వయంప్రతిపత్తి దెబ్బతింటోందని గగ్గో లు పెట్టే ముఖ్యమంత్రులు, అదే అధికారాన్ని తమ కింద ఉన్న స్థానిక సంస్థలకు పం చడంలో మాత్రం పరమ పీనాసిలా వ్యవహరి స్తున్నారు. నేడు మన నగరాల్లో మేయర్ల పరి స్థితి ఎలా ఉందంటే, వారు కేవలం ఉత్సవ విగ్రహాలుగా, అలంకారప్రాయమైన ముద్ర లుగా మిగిలిపోయారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధి కంటే, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారులకే సర్వాధికారాలు ఉండటం ఏ రకమైన పరి పాలనో పాలకులే సమాధానం చెప్పాలి. ప్రజ ల సమస్యల కంటే పైస్థాయి రాజకీయ యజ మానుల ప్రయోజనాలే పరమావధిగా మా రిన ఈ వ్యవస్థలో, స్థానిక నాయకత్వం అనే ది ఒక కట్టుకథగా మారుతోంది. అధికారుల కనుసన్నల్లో మెలిగే ప్రజాప్రతినిధులు ప్రజ లకు ఏ విధంగా జవాబుదారీగా ఉండగలరో అర్థం కాని ప్రశ్న.

**ఆర్థిక దిగ్బంధనం – నిధుల మళ్లింపు**

ఆర్థికంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడం ఒక వ్యూహాత్మక కుట్రలా కనిపిస్తోం ది. రాజ్యాంగబద్ధంగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఏర్పాటు కావాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘాలు నేడు కేవలం ఉనికి కోసమే అన్నట్లుగా ఉన్నాయి. ఈ సంఘాలు ఇచ్చే సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వాలు చెత్తబుట్టలో వేయడం ఒక ఆనవాయితీగా మార్చుకున్నాయి. నిధుల కోసం ప్రతి చిన్న పనికీ రాష్ట్ర ప్రభుత్వం ముందర చేతులు చాచి దీనంగా నిల బడాల్సిన దుస్థితిలో, స్థానిక సంస్థలు ప్రజ లకు ఏం సేవ చేయగలవు? ఒకవైపు ఆస్తి పన్నుల భారాన్ని, అభివృద్ధి రుసుములను సామాన్యుడిపై మోపుతూ, మరోవైపు ఆ నిధులను తమ రాజకీయ ప్రచార పథకాలకు మళ్లించడం ద్వారా నగరాల మౌలిక సదుపా యాలను రాష్ట్రాలు బలిపీఠం ఎక్కిస్తున్నాయి. కేంద్రం నుంచి వచ్చే నిధులను కూడా సకాలంలో స్థానిక సంస్థలకు చేరనీయకుండా అడ్డుకోవడం దారుణం. ఈ ఆర్థిక అస్థిరత వల్ల పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, మురు గునీటి పారుదల వంటి కనీస సౌకర్యాలు అస్తవ్యస్తమై, మన నగరాలు సమస్యల నిలయాలుగా మారుతున్నాయి.

**రాజకీయ వారసత్వం – నాయకత్వ లేమి**

రాజకీయంగా చూస్తే, మన దేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు నేడు కేవలం ధనవంతులకు, నేర చరిత్ర ఉన్నవారికి పునరావాస కేంద్రాలుగా మారాయి. ప్రపంచ దేశాలను గమనిస్తే, చిన్న స్థాయి నుండి మేయర్లుగా తమ సమర్థతను చాటుకుని దేశాధినేతలుగా ఎదిగిన గొప్ప నాయకులు ఎందరో ఉన్నారు. కానీ మన దగ్గర మాత్రం రాజకీయ పార్టీలు ఈ పదవులను తమ అనుచరులకు రివార్డులుగా లేదా తదుపరి శాసనసభ ఎన్నికల కోసం ఓటు బ్యాంకులను కాపాడే వ్యక్తులుగా చూస్తున్నాయి. దశాబ్దాల క్రితం నగర మేయర్లుగా పనిచేసి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన మహనీయుల నాయకత్వం నేడు మృగ్యమైంది. మేయర్ పదవిని ఒక శక్తివంతమైన కార్యనిర్వాహక పదవిగా మార్చకుండా, కేవలం కొద్ది కాలా నికే ఒకరిని మార్చే పద్ధతులు ఈ వ్యవస్థను మరింత భ్రష్టు పట్టించాయి. వార్డు కమిటీలు కేవలం రికార్డుల్లోనే కనిపిస్తున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారడం లేదు.

**పరిపాలనా లోపాలు – ప్రజల దూరం**

అధికార యంత్రాంగం, రాజకీయ వర్గాల మధ్య ఉన్న ఈ అపవిత్ర కలయిక వల్ల రాజ్యాంగం ఆశించిన 'ప్రజా భాగ స్వామ్యం' మచ్చుకైనా కనిపించడం లేదు. నగర ప్రణాళికలు శాస్త్రీయంగా జరగడం లేదు. జలవనరుల కబ్జాలు, అస్తవ్యస్తమైన నిర్మాణాలకు స్థానిక సంస్థలే మూలమ వుతున్నాయి, ఎందుకంటే వాటిపై ప్రజల నియంత్రణ లేదు. రాష్ట్ర ప్రభుత్వాల పెత్తనం ఎంతలా ఉందంటే, ఒక చిన్న వీధి దీపం వేయాలన్నా లేదా ఒక పాఠశాలలో మర మ్మతులు చేయాలన్నా రాష్ట్ర స్థాయి అనుమ తుల కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఇది వికేంద్రీకరణ కాదు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం.

నగరాలు అంటే కేవలం కాంక్రీట్ భవనాల సముదాయం కాదు, అవి దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసే యంత్రాలు. ఆ ఊపిరిని నిలపాలంటే స్థానిక పాలనలో విప్లవాత్మక మార్పులు రావాలి. నేరుగా ప్రజల ద్వారా ఎన్నికయ్యే మేయర్ వ్యవస్థ ఉండాలి, ఆ మేయర్‌కు స్థిరమైన పదవీ కాలంతో పాటు పూర్తి నిర్ణయాత్మక అధికా రాలు ఉండాలి. అధికారుల పెత్తనం పోయి, ప్రజాప్రతినిధుల జవాబుదారీతనం పెరగాలి. రాష్ట్రాలు తమ పెత్తందారీ ధోరణిని వీడి, నిధులను, విధులను మరియు సిబ్బందిని పూర్తిగా స్థానిక సంస్థలకు బదిలీ చేయాలి. అప్పుడే రాజ్యాంగ సవరణలకు సార్థకత లభిస్తుంది. పాలకులారా, కళ్ళు తెరవండి! మీ తాత్కాలిక అధికార దాహానికి ప్రజా స్వామ్య మూలాలను, గాంధీజీ కలలను బలి ఇవ్వకండి. అభివృద్ధి అనేది పైనుంచి కిందికి రావడం కాదు, కింది స్థాయి నుంచే బలంగా ఎదగాలి. స్థానిక సంస్థలు బలోపేతమైనప్పుడే భారత్ నిజమైన అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది.



**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**

**9848559863**

# ధర్మపురి బ్రహ్మోత్సవాల సందర్భం... పరిశుభ్రతపై సమిష్టి సంకల్పం

## బ్రహ్మోత్సవాల వేళ గోదావరి శుభ్రతా యజ్ఞం

ధర్మపురి క్షేత్రం అనగానే భక్తుల మనసులో మొదట మెదిలేది పవిత్ర గోదావరి తీరం, ఆ తీరాన వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య క్షేత్రం. తెలంగాణ ఉత్తర భాగంలో ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్ముతూ నిలిచిన ఈ పుణ్యస్థలం శతాబ్దాల చరిత్రను, విశ్వాసాన్ని, సంస్కృతిని మోస్తూ వస్తోంది. ప్రతి సంవత్సరం జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు కేవలం ఆలయ ఉత్సవాలే కాదు; అవి ప్రాంతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక జీవనానికి ఊపిరి పోసే మహోత్సవాలు. ఈ ఏడాది ఫిబ్రవరి 27 నుండి మార్చి 11 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారల బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో క్షేత్రం మరోసారి భక్తి వైభవంతో కళకళ లాడేందుకు సిద్ధమవుతోంది.

అయితే ఈ వైభవానికి నీడలా వెంటాడుతున్న ఒక ప్రధాన సమస్య కలు షితమవుతున్న గోదావరి. పుణ్యస్నానాల కోసం, దీక్షల ముగింపుగా, వ్రతాల అనంతరం భక్తులు గోదావరిలో స్నానం చేయడం శతాబ్దాల పరంపర. కానీ అదే భక్తి ఉత్సాహం కొన్నిసార్లు అవగాహన లోపంతో కలుష్యానికి దారితీస్తోంది. జంతు బలులు, పూజా సామగ్రి అవశేషాలు, దీక్షా వస్త్రాల విసర్జన, ప్లాస్టిక్ సంచులు, పూల మాలలు, కొబ్బరికాయల అవశేషాలు, దేవతల అద్దాల చిత్రపటా లు–ఇవి అన్నీ గోదావరి ఒడ్డున ఎక్కడ పడితే అక్కడ పడేయడం నేటి కాలుష్యా నికి ప్రధాన కారణాలుగా మారాయి. పవిత్రతకు ప్రతీకగా నిలిచే నదీ తీరమే చెత్తా చెదారంతో నిండి పోవడం బాధాకరం.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు రోజూ శ్రమిస్తున్నా, ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ కారణంగా చెత్త పరిమాణం అనూహ్యంగా పెరుగుతోంది. ఒకవైపు భక్తుల ప్రవాహం, మరోవైపు పరిమిత వనరులు---ఈ రెండింటి మధ్య పారిశు ద్ధ్య సిబ్బంది కృషి చాలాసార్లు కనిపించకుండా పోతుంది. శుభ్రం చేసిన తీరమే గంటల్లో మళ్లీ మురికిగా మారడం వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తోంది. అయినప్పటికీ వారు నిరంతరం సేవలో నిమగ్నమై ఉండటం ప్రశంసనీయం.

ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి బాధ్యతలు స్వీకరించిన వెంటనే క్షేత్ర పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం విశేషం. ఆమెతో పాటు అనుభవజ్ఞుడైన వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, కమిషనర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, మేనేజర్ బాల గంగాధర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మహేశ్ సమన్వయంతో సమగ్ర కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాల ముందు గోదావరి తీరాన్ని శుభ్రపరచడం అత్యవసరమని భావించి ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు.

మంగళ వారం నిర్వహించిన ఈ కార్యక్ర మంలో రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యక్షంగా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజా ప్రతినిధి స్వయంగా పాల్గొనడం ద్వారా పారిశు ద్ధ్యంపై ప్రభుత్వ కట్టుబాటును చాటారు. దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ నేతృ త్వంలోని ధర్మకర్తల మార్గదర్శకత్వంలో, ఈఓ శ్రీనివాస్ సమన్వయంతో... కార్యక్రమం సమన్వయంతో సాగింది. మున్సిపల్ సిబ్బంది, లయన్స్ క్లబ్ బాధ్యులు, స్థానిక స్వచ్ఛంద సేవకులు కలసి వి.ఐ.పి ఘాట్, మంగలి గడ్డ ప్రాంతాల్లో విస్తృత శుభ్రతా చర్యలు చేపట్టారు.

గోదావరి తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామగ్రి అవశేషాలు, పాడైన వస్త్రాలు తొలగించబడ్డాయి. తీర ప్రాంతాన్ని యంత్రాలతో, మానవ శ్రమతో శుభ్రపరిచారు. చెత్తను వేరు చేసి పారవేయడం, పునర్వినియోగం అయ్యే పదార్థాలను ప్రత్యేకంగా సేకరించడం వంటి చర్యలు చేపట్టడం గమనార్హం. కేవలం ఒకరోజు శుభ్రతతో సమస్య పరిష్కారం కాదని తెలుసుకున్న నిర్వాహకులు, ఉత్సవాల మొత్తం వ్యవధిలో నిరంతర పర్యవేక్షణకు ప్రణాళిక సిద్ధం చేశారు.

ఈ శుభ్రతా కార్యక్రమం ప్రజల్లో చైతన్యం రేకెత్తించింది. మున్సిపల్--దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛంద సేవలను పుర ప్రజలు, భక్తులు ఎంతగానో ప్రశంసించారు. భక్తి అంటే కేవలం పూజలు, హారతులు మాత్రమే కాదని; పవిత్ర ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం కూడా భక్తి భాగమని పలువురు పేర్కొన్నారు. గోదావరిని తల్లి గా భావించే మన సంస్కృతిలో ఆమెను కలుషితం చేయడం ఆధ్యాత్మికంగా, సామాజికంగా అనర్థమని బోధించే ప్రయత్నం ఇది. పర్యావరణ పరిరక్షణ నేటి కాలంలో అత్యంత కీలక అంశం. నదులు కేవలం ఆధ్యాత్మిక కేంద్రములు మాత్రమే కాదు; అవి జీవ వైవిధ్యానికి, త్రాగునీటి వనరులకు, వ్యవసాయానికి మూలాధా రాలు. గోదావరి వంటి మహానది కలుషితం అయితే దాని ప్రభావం దిగువ ప్రాంతాల వరకు వ్యాపిస్తుంది. ఉత్సవాల సమయంలో తాత్కాలిక చెత్త పెరుగుదల మాత్రమే కాదు; రసాయనిక పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు నీటిలో కలవడం దీర్ఘకాలిక ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పర్యావరణ చైతన్యానికి వేదికగా



మార్చుకోవడం సమయోచితం.

ఈ దిశగా కొన్ని దీర్ఘకాలిక చర్యలు అవసరం. ఘాట్ల వద్ద ప్రత్యేక చెత్త బుట్టలు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం, పూజా సామగ్రి కోసం ప్రత్యేక సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం, దీక్షా వస్త్రాల కోసం వేరు సిమెంట్ కుండీలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు అమలు చేయాలి. జంతు బలుల వంటి సంప్రదాయాలను నియంత్రించే దిశగా చట్టపరమైన మార్గదర్శకాలు పాటించాలి. పూజా అవశేషాలను నదిలో కాకుండా కంపోస్టింగ్ కేంద్రాలకు తరలించే విధానం అమలు చేయాలి.

భక్తుల అవగాహన అత్యంత ముఖ్యమైన అంశం. ఆలయ ప్రాంగణంలో, ఘాట్ల వద్ద స్పష్టమైన సూచన బోర్డులు ఏర్పాటు చేయాలి. మైక్ ప్రకటనల ద్వారా పరిశు భ్రతపై సందేశాలు ఇవ్వాలి. విద్యార్థి వాలంటీర్లను, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలి. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రత్యేక పారిశు ద్ధ్య బృందాలు ఏర్పాటు చేయాలి. మున్సిపల్--దేవస్థానం సమన్వయం నిరంతరం కొనసాగాలి.

నూతన మున్సిపల్ పాలకవర్గం చేపట్టిన ఈ చర్యలు మంచి ఆరంభంగా భావించవచ్చు. కానీ ఇది ఒకరోజు కార్యక్రమంగా ముగియ కూడదు. బ్రహ్మోత్సవాల అనంతరం కూడా గోదావరి తీర పరిశుభ్రతపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరం. ప్రజల సహకారం లేకుండా ఏ చర్యలు ఫలవంతం కావు. కాబట్టి ప్రతి భక్తుడు, ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించాలి. ధర్మపురి బ్రహ్మోత్సవాలు భక్తి వైభవానికి ప్రతీక. ఆ వైభవం పరిశుభ్రతతో కలిసినప్పుడే నిజమైన పుణ్య ఫలితం లభిస్తుంది. పవిత్ర గోదావరి తీరంలో జరిగే ప్రతి హారతి, ప్రతి ఊరేగింపు, ప్రతి సేవ కార్యక్రమం పర్యావరణ స్నేహపూర్వకంగా ఉండాలి. దేవుని ఆరాధనతో పాటు ప్రకృతి ఆరాధన కూడా సమానంగా ఉండాలి. గోదావరి తల్లి స్వచ్ఛంగా, నిష్కళంకంగా ప్రవహించాలంటే మన సంస్కారాల్లో మార్పు అవసరం. ఈ బ్రహ్మోత్సవాలు కేవలం ఉత్సవాలే కాకుండా ఒక సంకల్ప ఘట్టంగా మారాలి–"పవిత్ర క్షేత్రం, పరిశుభ్ర గోదావరి" అనే నినాదంతో ముందుకు సాగాలి. భక్తి, బాధ్యత, పరిశుభ్రత–ఈ మూడు కలిసినప్పుడే ధర్మపురి క్షేత్రం తన సంపూర్ణ మహిమను నిలుపు కుంటుంది. నూతన మున్సిపల్ నాయకత్వం, దేవస్థానం, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు కలిసి పనిచేస్తే ధర్మపురి గోదావరి తీరం మరోసారి నిజమైన పుణ్యక్షేత్రంగా ప్రకాశిస్తుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**